www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 అక్టోబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పోలీస్ గ్రౌండ్‌లో 'ఓపెన్ హౌస్'

ప్రజాశక్తి-నెల్లూరు : పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం పోలీస్ గ్రౌండ్‌లో దాదాపు 1000 మంది స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం చేపట్టారు. ఎస్‌పి మాట్లాడుతూ అమరవీరుల వారోత్స వాలను పురస్క రించుకొని నిర్వహిస్తున్న ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పోలీసులకి ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమేనన్నారు. బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బందాలు, సెల్ జామర్, దిశా యాప్, దిశా వాహనాల గురించి విద్యార్థులు, ప్రజలకు వివరించారు.

అసమానతలు లేని అభివృద్ధి కోసమే

'ప్రజారక్షణ భేరి'

సిపిఎం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి 'ప్రజారక్షణ బేరీ' పేరుతో బస్సు యాత్రలు ప్రారంభమవుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో 'ప్రజారక్షణ బేరి' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29, 30 తేదీల్లో శ్రీకాకుళం, విజయనగరం, కర్నూల్ జిల్లా ఆదోని ప్రాంతాల నుంచి ఈ బస్సు యాత్రలు ప్రారంభమౌతా యన్నారు. ఒక ప్రాంతంలో బస్సు యాత్రను సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు , మరో ప్రాంతంలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. నగరానికి 4వ తేదీన ఈ బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. సర్వేపల్లి, ముత్తుకూరు ప్రాంతాల్లో సభా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 5వ తేదీన నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో, కోవూరు, కావలి, కందుకూరు ప్రాంతాల్లో సభలు ఉంటాయన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రధానంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో ఏదైతే ప్రకటించిందో విభజన హామీలు నెరవేర్చాలని, ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయాలని, రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించాలని, గుంటూరులో హైకోర్టు నిర్మించాలన్న సమస్యలను ప్రజలకు వివరిం చనున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలు పంచాయితీలకు, కార్పొరేషన్‌కు కేటాయించిన నిధులు ప్రభుత్వం ప్రక్కదారి పట్టిస్తుందని, ఈ నేపథ్యంలో పంచాయితీల్లో, కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలు కష్టమైపోతుందన్నారు. వెంటనే ఈ నిధులను ప్రభుత్వం కేటాయించాలన్నారు. పోలవరం నిర్వాశితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్న సమయంలో ప్రయివేట్ సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబరు 15న చివర విజయవాడలో భారీ స్థాయిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల జిల్లా సమగ్రాభివృద్ధిని ఆకాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించామని, ఈ పాదయాత్రల్లో తామ దృష్టికి వచ్చిన, గుర్తించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చాలని కోరుతూ వినతిపత్రం అందజేశామన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ ప్రజారక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర సిపిఎం నిర్వహిస్తుందని, విద్యుత్తు ఛార్జీల పెంపు వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందులు, గ్యాస్ ధరలు అధుపు చేయాలని, స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , మద్యం మత్తు పదార్థాలను ప్రభుత్వం చేయాలని ఈ యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం నాయకులు ఎం. మోహన్‌రావు, తుళ్లూరు గోపాల్, ఆలూరి తిరుపాలు, గోగుల శ్రీనివాసులు ఉన్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు..

కలెక్టర్ ఎం హరినారాయణన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు.. అది దానిని అర్హులందరికీ కల్పించాల్సిన బాధ్యత ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అందరిపై ఉందని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు.గురువారం స్థానిక కస్తూరిబా కళాక్షేత్రంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లు, ఏ ఈ ఆర్ ఒ లు, ఈఆర్‌ఓలకు సమ్మరీ రివిజన్ పై అవగాహన నిర్వహించారు. ఓటరు జాబితా తయారీలో జాగ్రత్తలు, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, క్లైం ,అబ్జెక్షన్స్ పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు ముసాయిదా జాబితా ఈనెల 27న ప్రచురితమవుతుందన్నారు. అప్పటి నుంచి జనవరి 5 వరకు రెండు నెలల పాటు క్లైమ్స్,అబ్జెక్షన్స్ వస్తాయి కనుక వాటిని పరిష్కరించి అర్హులకు ఓటరు జాబితాలో స్థానం కల్పించాలన్నారు. అనర్హులకు చోటు లేకుండా తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాల న్నారు. ఈ ప్రక్రియ అంతా సక్రమంగా, సజావుగా జరగాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా వుంటే 50 శాతం ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లేనని తెలిపారు. ముసాయిదా జాబితా నేడు ప్రచురితమవు తుందన్నారు. అప్పటి నుంచి రెండు నెలలు వరకు దరఖాస్తులు వస్తానే ఉంటాయని కనుక ఏ రోజు వచ్చిన ఫారమ్స్ ను ఆ రోజే పరిష్కరిస్తే ఇబ్బందులు ఉండవన్నారు.స్పెషల్ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 4 ,5 తేదీలు, డిసెంబర్ 2,3 తేదీలు ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఉదయగిరి ,ఆత్మకూరు ఇఆర్ఒలు, ప్రేమ్ కుమార్, మధులత , తహశీల్దార్, కృష్ణ ఉన్నారు.

కనుపూరు కాలువకు నీరు విడుదల చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సోమశిల ప్రాజెక్టు నుంచి కనుపూరు కాలువకు తక్షణమే నీరు విడుదలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలోని రూరల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ రూరల్ మండలంలో రైతులకు మొదటి కారు వరి పంటకు నార్లు పోసుకునేందుకు ఎదురు చూస్తున్నారని కాబట్టి సోమశిల నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. అదే సమయంలో రూరల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసమానతలు లేని అభివద్ధి కోసం నవంబర్ 5వ తేదీ విఆర్ సి గ్రౌండ్ లో జరుగుతున్న ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. మండల కమిటీ సమావేశంలో ముత్యాల నాగయ్య, శ్రీపతి వెంకయ్య, గుడి రవీంద్ర,యెగ్గోలు భాస్కర్, అచ్చి అనంతయ్య, జి సుధీర్, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, మరిమేసి కామాక్షయ్య తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలతోపాటు జి ప్లస్ త్రీ ఇల్లు పరిశీలన సిపిఎం నాయకులు గురువారం పరిశీలించారు. ఆ ఇళ్లు.. స్థలాలు అసంపూర్తిగా ఉన్నాయిన, నివాసం ఉంటానికి సాధ్యం కాకుండా ఉన్నాయని తెలిపారు. సిపిఎం పట్టణ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు ఇంటి నిర్మాణానికి సరిపోవడంలేదన్నారు. ఇప్పటికీ సుమారు 36 నెలలు అవుతున్న లబ్ధిదారులకు మాత్రం జి ప్లస్ త్రీ ఇల్లు అప్పగిం చలేదన్నారు ప్రభుత్వ నిబంధనలను ప్రభుత్వ అధికారులే అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణ మే జి ప్లస్ త్రీ ఇళ్లను వారికి ఇవ్వాలన్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని వారు నివాసం ఉన్నచోటనే వారికి పట్టా లు ఇవ్వాలని తెలిపారు. సిపిఎం నాయకులు ఎస్ ఏ గౌస్, ఎస్కే మల్లికా, ఎం పద్మ ,డి ఎం రాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగం అభివృద్ధితో

జిల్లా సమగ్రాభివృద్ధి

చర్చాగోష్టిలో వక్తలు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రమైనా, జిల్లా అయినా సమగ్రాభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం బలోపేతంతోనే సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం నగరంలోని డాక్టర్ విజయకుమార్ మెమోరియల్ హాస్పిటల్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభి వృద్ధిపై చర్చా గోష్టి నిర్వహించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చర్చాగోష్టికి హాజరయ్యారు. ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. అనంతరం మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ దాదాపుగా జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా పేరొందింది. గోదావరి, కృష్ణ,పెన్నా, స్వర్ణముఖి ఇలా అనేక నదులు అనుసంధానం అవసరం అవుతుందని అనేక మంది విషయ పరిజ్ఞానం ఉన్న సాంకేతిక నిపుణులు చెప్పారన్నారు. ఆ మేరకు రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే రైతులు వ్యవసాయపరంగా అభివృద్ధి సాధించాలని నాటి ప్రభుత్వాలు ప్రయత్నం చేశాయన్నారు. ఆ ప్రయత్నాల్లో భాగంగా ఇంకా సాధించాల్సినవి చాలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. లక్ష్యాలను సాధిం చడంలో నేటి ప్రభుత్వాలు విఫలమౌ తున్నాయని చెప్పేందుకు తాను సంకోచి స్తున్నాన్నారు. ప్రభుత్వాల్లో తాను సైతం భాగస్వామ్యుడనే అని గుర్తు చేశారు. ప్రభుత్వాలు పెడదారిన పెడుతున్న తరుణంలో ఎత్తిచూపకతప్పదన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా తాను వ్యవహరించిన సమయంలో నాలుగు సంవత్సరాల కాలానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వంద నుంచి పన్నెండు శాతం నిధులు ప్రాజెక్టుల నిర్మాణానికి, సాగునీటి రంగాలకు కేటాయించడమైంది. నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం మూడు, నాలుగు శాతం నిధులు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో అందరికంటే వెనుకబడి ఎవరైతే ఉన్నారో వారి గురించి , వారి అభివృద్ధి గురించి మాట్లాడాల్సిన అవసరముందన్నారు. సమగ్ర భివృద్ధి చెందాలంటే సమాజంలో అభివృద్ధికి చిట్టచివర ఉన్న ప్రజల గురించి, మూరు మూల ప్రాంతాల గురించి చర్చాలు ప్రారంభించాల్సి ఉందన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన వారు సైతం ఇటువంటి చర్చల్లో పాల్గొని మాట్లాడిన నాడు అభివృద్ధివైపు పయనించడం సులభతరం అవుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ప్రధానంగా ఎస్‌సి,ఎస్‌టి వర్గాలు జీవిస్తున్న ప్రాంతాల్లో స్మశాన వాటికలు లేవని, వారికి భూములు లేవని, ల్యాండ్ పర్చేజ్ పథకం కింద కొనుగోలు చేసి భూ పంపిణీ చేయాలన్నారు. ముత్తుకూరు మండల పరిధిలోని నక్కలకాలువ ప్రాంతం , వెంకటాచలం వంటి ముసక ప్రాంతాల్లో కలువల్లో పూడిక తీసి అక్కడ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బండేపల్లి ప్రాంతంలో ఉన్న కాలువ ఆధునీకరణ పనులు చేపట్టాలన్నారు. రాబోవు కాలంలో జిల్లాలో పరిశ్రమలు స్థాపించి, రైతులు పంటలు పండించి కొనేందుకు అనుకూల వాతావరణం కల్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చేసే యువతకు ఉపాధి అవకాశాలు, రైతాంగ సమస్యల పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటి సాధించుకొనేందుకు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలో దశల వారీ పోరాటానికి సిద్ధపడుతుందని మూలం రమేష్ తెలిపారు. ప్రజాసైన్సు ఉద్యమనేత జి.మాల్యాద్రి పలువురు ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ చర్చావేదికలో పాల్గొని ప్రసంగించారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ఛైర్పర్సన్ కావల్ రెడ్డి హరి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోడూరు చెన్నపల్లెపాలెం హైస్కూల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఎంపిడిఒ కన్నం హేమలత ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో హరి చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య శిబిరంలో కోడూరు, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది రోగు లను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైసిపి నాయ కులు ఆగాల శ్రీనివాసులు రెడ్డి, మారంరెడ్డి బుజ్జిరెడ్డి ఉన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కావ ల్ రెడ్డి హరిచంద్రారెడ్డి

కందుకూరులో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం కందుకూరు పట్టణంలో నిర్వహించిన బాబుతో నేను కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. 18వ వార్డు సంకల్ప హాస్పిటల్ వెనుక, బూడిద పాలెం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంచారు. వైసిపి అధికారంలోకి రాగానే కంపెనీ ప్రతినిధులను భయపెట్టి, వెళ్లగొట్టారని అన్నారు. నియోజకవర్గ అభివద్ధిపై ఎవరికి ప్రేమ ఉందో ప్రజలే గమనించాలని నాగేశ్వరరావు కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని, కందుకూరులో పార్టీ విజయానికి అండగా నిలవాలని ఇంటూరి నాగేశ్వరరావు అభ్యర్థించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు నగర జయకష్ణ, నాయకులు ఈదర రవణమ్మ, సయ్యద్ జియావుద్దీన్, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరరావు, గనిపినేని మల్లికార్జున, షేక్ రాహుల్, చంటి, ఫాజల్, కాలేషా, నాగరాజ్ సింగ్ ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

కందుకూరు : మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన నరాల అంకయ్య, నాగమణి కుమారుడు వంశీకష్ణ, పూజ వివాహానికి ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలరావు, కాట్రగడ్డ మాలకొండయ్య, నార్నే బాలయ్య, యడ్లపల్లి చంద్రయ్య ఉన్నారు.

నరేంద్రకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం లోని హిస్టరి ,ఆర్కియాలజీ విభాగములోని సోమశేఖర్ మార్గ దర్శకత్వంలో " బ్రిటిష్ పాలనలో ఆంధ్రలోని అటవి విధానాలు (1858 టు 1947) అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను కందుకూరు బందావనంకు చెందిన చనమాల యల్లమందయ్య కోటమ్మ , కుమారుడు చనమాల నరేంద్రకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ రీసెర్స్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి తెలిపారు. విభాగ సిబ్బంది, స్కాలర్స్ నరేంద్రకు అభినందనలు తెలియజేశారు.

మృతదేహాలు లభ్యం

తోటపల్లిగూడూరు : ఇందుకూరుపేట మండలం, మైపాడు బీచ్‌లో గల్లంతైన మృతదేహాలు బుధవారం లభ్యమయ్యాయి. వివరాల మేరకు నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రం పా లాఘాట్ జిల్లాకు చెందిన యువకులు రాహుల్ బూత్ (19), కైలాష్ జోషి (33) కుటుంబ సభ్యు లతో కలసి ఈ నెల 25వ తేది ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ లో మునుగుతూ గల్లంతైన విషయం విధితమే. ఈ ఇద్దరు యువకుల మృతదేహాలు గురువారం తోటపల్లిగూ డూరు మండలం కోడూరు (పాతపాలెం) సముద్ర తీరానికి కొట్టుకొచ్చాయి. యువకుల మతదే హాలను తోటపల్లిగూడూరు పోలీసులు స్వాధీ నం చేసుకొన్నారు. పోస్టుమార్టం కోసం మతదే హాలను ఎస్‌ఐ జం పాని కుమార్ నెల్లూరు ప్రభు త్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కసుమూరులో 'స్వచ్ఛ భారత్'

వెంకటాచలం : ఆదిశంకర ఇంజినీరింగ్ విద్యార్థులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుకు సంబంధించి కసుమూరు దర్గా సెంటర్ వద్ద గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. టీమ్ లీడర్లు కందుకూరు యస్వంత్,పి. కార్తీక్ ల ఆధ్వర్యంలో శుభ్రత, ఆరోగ్యం, అంటురోగాలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు, సూచనలు వివ రించారు.లక్ష్మీపతి, యశ్వంత్ , కష్ణ, సింహాద్రి, హేమంత్, సౌజన్య దీపక్ ఉన్నారు.

పరువు హత్య కేసు..

ఏడుగురికి శిక్షతో ముగింపు

తమ్ముడి ప్రేమ వివాహం.. అన్న హత్యకు కారణం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో 12 ఏళ్ల కిందట జరిగిన పరువు హత్య కేసులో ఒంగోలు ఎనిమిదో అదనపు జిల్లా షెషన్స్ కోర్టు జడ్జి డి అమ్మనరాజా ఇచ్చిన తీర్పు సంచలనం కలిగించడంతో పాటుచర్చనీ యాంశంగా మారింది. ఆనాడు జరిగిన పరువు హత్య కేసుకు దారి తీసిన కారణాలు పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.. కందుకూరు వాసవి నగరకు చెందిన ఓ అమ్మాయి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్దనున్న ఓ కంప్యూటర్ సెంటర్లో శిక్షణ తీసుకోవడానికి చేరింది. కందుకూరు పట్టణం జనార్ధన కాలనీకి చెందిన యువకుడు కంప్యూటర్ శిక్షణ అక్కడ ఇస్తూ ఉండేవాడు. కంప్యూటర్ సెంటర్‌లో అమ్మాయికి శిక్షణ ఇచ్చే వ్యక్తికి మధ్య పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తెలిసిన అమ్మాయి కుటుంబ సభ్యులు ఆపడానికి ప్రయత్నించారు. వివాహనికి ఇద్దరు సిద్ధమవుతున్నారన్న విషయం తెలిసిన అమ్మాయి తమ్ముడు ఉదయసాగర్ మనసు మార్చి వివాహాన్ని ఆపటానికి ప్రయత్నం చేశాడు. ఉదయ సాగర్ ప్రయత్నాలు ఫలించలేదు. ఇద్దరు 2012లో వివాహం చేసుకున్నారు. కులాంతర వివాహం చేసుకోవడంతో ఉదయ సాగర్ అవమానంగా భావించాడు. వీరిద్దరి వివాహం చేసుకోవడంలో యువకుడి అన్న బొప్పిడి స్వామి పాత్ర కీలకంగా ఉందని ఉదయ సాగర్ బలంగా నమ్మారు. పోలీస్ స్టేషన్లో వివాహం పై జరిగిన కొన్ని చర్చల్లో స్వామి తాను విలేకరినని చెప్పి మాట్లాడుతూ వచ్చాడు. స్వామి గట్టిగా ఎదిరించి మాట్లాడటంతో ఉదయ సాగర్ కక్ష పెంచుకున్నాడు. స్వామిని హత్య చేయాలని పథకం రూపొందించాడు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటకు చెందిన పాలడుగు రాఘవరావు అనే స్నేహితుడితో కలిసి అమలు చేయడానికి సిద్ధమయ్యారు. 2012 జూన్ 23వ తేదీ రాత్రి వారి పథకంలో భాగంగా జనార్ధన కాలనీలో తన ఇంట్లో ఉన్న బొపిడి స్వామిని మద్యం తాగుదాం.. రావాలని తన స్నేహితుడి ద్వారా పిలిపించారు. స్నేహితుడు పిలవడంతో మద్యం తాగేందుకు స్వామి వారి ఇంటికి దగ్గరలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల వెనక్కి వచ్చాడు. స్నేహితుడితో కలిసి మద్యం తాగుతున్న స్వామిని ముందుగా వేసుకున్న పథకం ప్రకారం కిడ్నాప్ చేసి ఓ వాహనం లో పాత ఆంధ్రాబ్యాంకు ఎదురుగా ఉన్న ఓ బియ్యం దుకాణంలోకి తీసుకెళ్లి అక్కడే స్వామిని చంపేశారు. మృతదేహాన్ని పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామం వద్ద ఉన్న ఓ జామాయిల్ తోటలో గుంత తీసి పూడ్చిపెట్టారు. తోటలో ఎవరినో పూడ్చి పెట్టారని గుర్తించిన పొలం యజమాని సమాచారం ఇవ్వడంతో పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా కుళ్లిపోయి ఉంది. స్వామి కనిపించడం లేదని అప్పటికే తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసి ఉన్నారు. దీంతో కుటుంబ సభ్యులు స్వామిగా గుర్తించారు. విచారణలో ఎనిమిది మంది హత్య చేయడంలో పాల్గొన్నారని భావించి కేసు నమోదు చేశారు. 2012 నుంచి 2023 అక్టోబర్ వరకు దాదాపు 12 ఏళ్లు కోర్టులో సుదీర్ఘంగా విచారణ జరిగింది. నేరు రుజువు కావడంతో హత్యకు సోమిశెట్టి ఉదయసాగర్, పాలడుగు రాఘవరావు పాల్పడినట్లు నిర్ధారించి వారిద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జడ్జి అమ్మనరాజా తీర్పు చెప్పారు. కిడ్నాప్ తో పాటు హత్య అనంతరం స్వామి మతదేహాన్ని మాయం చేయడానికి సహకరించిన కొచ్చర్ల నాగార్జున, షేక్ ఖాజా యనమల మహేష్, చింతరబోయిన సాయిరాం ,చింతరబోయిన నరేష్ లకు జడ్జి పదేళ్ల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఉదయసాగర్ తండ్రి సోమిశెట్టి సుబ్బారావుకి స్వామి హత్యతో సంబంధం లేదని భావించి నిర్దోషిగా విడుదల చేశారు. స్వామితో నిత్యం కలిసి మెలిసి తిరిగిన స్నేహితులు సొంత కులానికి చెందినవారు కూడా హత్య చేయడంలో పాలుపంచుకోవడం విశేషం. హత్యకు గురైన స్వామి కూడా కంప్యూటర్ సెంటర్‌కు శిక్షణకు వచ్చిన ఓ అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి పిల్లలు ఉన్నారు. పరువు కోసం జరిగిన హత్య ఏడుగురు జైలు శిక్షతో ముగిసిందని చర్చ జరుగుతోంది.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉలవపాడు

మండలంలోని బద్దిపూడి గ్రామంలో గురువారం కూనంవెంకట సుబ్బారెడ్డి 12 వర్ధంతి నిర్వహించారు. ఈ సదర్భంగా కె వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూనంఈశ్వరమ్మ వారి కుమారులు గ్రామ సర్పంచి కూనం అనీల్ రెడ్డి ,కూనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

సిఎంను కలిసిన 'తూమాటి'

ప్రజాశక్తి-కందుకూరు

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజక వర్గం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ సోదరుడు విజయ్ గణేష్ మోహన్ వివాహ రిసెప్షన్ సందర్భంగా సిఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఎంఎల్‌సి తూమాటి మాధవరావు కలిశారు. ఈ సందర్భంగా సిఎంతో మాట్లాడారు.

వామ్మో..ఎండలు..!

వేసవిని తలపిస్తున్న అక్టోబరు వాతావరణం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ఈ ఏడాది మరో వేసవి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఉదయం ఉదయం 7 గంటల నుంచేఎండలు దంచి కొడుతున్నాయి. మామూలుగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతలు ఇప్పుడు నమోదవుతుండటంతో జనాలు అల్లాడిపోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ వర్షాకాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ తెలుపుతుంది. పగటి ఉష్ణోగ్రతలే కాకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా రోజురోజుకు పెరుగుతుండటంతో ఉక్కపోత తప్పడం లేదు. సాధారణంగా ఆగస్టు నుంచి నవంబర్ ఆఖరి వరకు వర్షాలు కురుస్తాయి. నైరుతి రుతుపవనాలు నిష్క్రమించిన చల్లదనం కొనసాగుతుంది. ఈ ఏడాది పరిస్థితి తలకిందులైంది. ప్రస్తుతం విచిత్ర వాతావరణం కనిపిస్తుండటంతో జిల్లాలో 36 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నైరుతి రుతుపవనాల తిరోగమనం చాలా మందగించడంతోనూ, అలాగే వాయువ్య దశగా ఎక్కువగా గాలులు రావడం కారణంగా వాతావరణం వేడెక్కిందని వాతావరణ శాఖ తెలుపుతుంది. ఎండలు పెరగడానికి ఎక్కువగా రుతుపవనాలు మందగమనం ఎండల ప్రభావం తిరోగమన దశలో మందగమనమే కారణం. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వైరల్ జ్వరాలతో పాటుగా ఇప్పుడు తీవ్రమైన ఎండలకు చర్మవ్యాధులు, పేత, విరోచనాలు, ఒంటిపై కురుపులు వంటివి వస్తున్నాయి. దీంతో ఆస్పత్రులకు ఇటువంటి వ్యాధులతో వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని సమాచారం. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నిర్మానుష్యంగా ఉన్న రోడ్లు

జాగ్రత్తగా ఉండాలి..

డాక్టర్ దత్తాత్రేయులు

ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కొంత ఇబ్బంది కలగవచ్చు. కలుషిత నీరు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీరు తాగడం వల్ల రోగాలు దూరం అవుతాయి. అంతేకాకుండా దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

8న విద్యా సంస్థలు బంద్

ప్రజాశక్తి-నెల్లూరు : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరసనలు వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ పరిశ్రమను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు నవంబరు 8వ తేదిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ పేర్కొన్నారు. గురువారం జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాలని చేస్తున్న నిరసన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల పిలుపుమేరకు నిర్వహించ తలపెట్టిన విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే మస్తాన్ ,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సునీల్ ,ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి నరేంద్ర ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో 18వ వార్డు బూడిదపాలెంకు చెందిన పలువురు ముస్లిములు గురువారం టిడిపిలో చేరారు. వైసిపికి చెందిన షేక్ ఫాజిల్, షేక్ షాకీర్ సహా పలు కుటుంబాల వారు టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో జగన్ మోహన్ రెడ్డిని నమ్మి ఓట్లు వేశామని, వైసిపి పాలనంతా దారుణంగా ఉందన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీలో చేరికలు భారీ స్థాయిలో ఉంటాయని, పార్టీ నాయకులు అంతా కలిసి మెలిసి పార్టీ కోసం కష్టపడాలని సూచించారు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు నరగ జయకష్ణ, వార్డు నాయకులు సయ్యద్ జియావుద్దీన్, షేక్ బాబు, రాహుల్, చంటి, నాగరాజు సింగ్, సుభాని, రావి జాలయ్య, మహబూబ్బాషా, గనిపినేని నరసింహారావు, రబ్బాని, సోహెల్, అహ్మద్, మొహిసిన్, అరాఫత్, బాబు, మహబూబ్ బాషా, కరీముల్లా, యాసిన్, సుల్తాన్, ఫైరోజ్, దేవా ఉన్నారు.

పోషకాహారంపై అవగాహన

తోటపల్లిగూడూరు : పౌష్టికహారంపై అవగాహన కలిగి ఉండాలని సైన్స్ ఉపాధ్యా యులు ఫణి కుమార్ తెలిపా రు. గురువారం మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం హై స్కూల్లో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ పౌష్టికాహార విలువలపై అవగాహన కలిగి ఉండా లని సూచించారు. ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహార ఆవశ్య కత పిల్లలకు చదువుకు కావా ల్సిన వ్యాయామ, ఆహార, క్ర మశిక్షణ విలువలను వివరిం చారు. పౌష్టి కాహారం కోసం (మిల్లెట్స్) సా మలు, కొర్రలు, అరికెలు, జొ న్న, సజ్జ, రాగి తదితర పోష కాలు కలిగిన ఆహారం తీసుకో వాలని అయన చెప్పారు.

మద్యం కుంభకోణం ఆరోపణలపై

కేంద్ర ప్రభుత్వం స్పందించాలి : ఆనం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో మద్యం కుంభకోణం జరుగుతుందని, ఈ వ్యవహారంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంటి వెనుక గేటు నుంచి లోపలకు రూ. 30 వేల కోట్లు చేరుతున్నాయంటూ బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి చేసిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన నగరంలో ఆంధ్రప్రదేశ్ జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి నిర్వహించిన చర్చా గోష్టిలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురంధేశ్వరి రాష్ట్రంలో మద్యం కుంభకోణం గురించి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనపై ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్రంలో 90 వేల కోట్ల మేరకు మద్యం వ్యాపారం జరిగితే రూ.30 వేల కోట్ల మేరకు ఆదాయం తాడేపల్లిలోని సిఎం ఇంటి వెనుక గేటు నుంచి లోపలికి చేరుతుందని పురంధేశ్వరి ఆరోపణలు చేశారని, ఇది వాస్తవమని రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు చెబుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సిబిఐ, ఈడి విచా రణకు ఆదేశించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

హమాలీ కార్మికుల కూలిరేట్లను పెంచాలి

నినాదాలు చేస్తున్న నాయకులు, హమాలీలు

ప్రజాశక్తి-కోవూరు:స్థానిక ఇనమడుగు సెంటర్ చుట్టుపక్కలనున్న ప్రయివేటు గోదాములలో అనేక సంవత్సరాల నుంచి పనిచేయుచున్న హమాలీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజుల నుండి సమ్మె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యాజమాన్యంతో పలు దఫాలు చర్చలు జరిపినా ఫలించకపోవడంతో గురువారం నుంచి ఇనమడుగు రోడ్డులోని బాలాజీ వేర్ హౌసింగ్ గోదాముల ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, సిపిఎం కోవూరు మండల కార్యదర్శి గండవరపు శేషయ్యలు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం చర్చలు చేపట్టకుండా మొండిగా వ్యవహరించడంతో విధి లేని పరిస్థితుల్లో కార్మికులు ఆందోళన బాట పట్టారని తెలిపారు. జిల్లాలో అన్ని గోదాములలో బస్తాకు ఏడు రూపాయల కూలి ఇస్తున్నారన్నారు. ఇనమడుగు సెంటర్లోని గోదాములలో 2 రూపాయల 90 పైసలు ఇచ్చి అనేక సంవత్సరాల నుంచి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. మిగతా గోదాములలో ఇచ్చిన విధంగానే ఇనమడుగు సెంటర్ హమాలీ కార్మికులకు కూడా కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల పైబడి గోదాములలో కార్మికులు పనిచేస్తుంటే స్థానికులను కాదని, ఇతర రాష్ట్రాల నుంచి హిందీ కార్మికులను తీసుకువచ్చి స్థానికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. స్థానికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్.అంకయ్య, సిహెచ్.దామోదర్ రెడ్డి, అల్లంపాటి శ్రీనివాసులరెడ్డి, అర్జున్, హరి, ఆవాజ్ నాయకులు చాన్‌బాషా, ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్ సీనియర్ నాయకులు ఆదెయ్య, మధు, చింటూ, వెంకయ్య, చంటి, శ్రీకాంత్, శివ, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నందవరం రోడ్లు అధ్వానం..!

..గుంతలమయంగా రహదారులు...
..రాకపోకలకు అవస్థలు...
..పట్టించుకోని అధికారులు....

ప్రజాశక్తి-మర్రిపాడు:
నందవరం క్రాస్ రోడ్ నుంచి నందిపాడు వరకు సుమారు20కిలో మీటర్లు పూర్తిగా దెబ్బతిని పోయింది.కనీసం మరమ్మతులు కూడా చేయలేదు.దీంతో ఈ రహదారిలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో గుంతలు నీటితో నిండి ఏ గుంత ఎంత లోతు ఉందో తెలియని పరిస్థితి. రోడ్డుకు ఇరు వైపులా మోకాలు లోతు గుంతలు ఉండటంతో రాత్రి సమయంలో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారుల శాఖ, అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోక పోవడం శోచనీయం.నెల్లూరు నుంచి నిత్యం పలు రకాల వాహనాలు ఉదయగిరి ప్రాంతానికి వెళ్తుంటాయి.రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఎన్నో ప్రమాదాలు సంభవించాయి.ఇటీవల గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ట్రాక్టర్ ట్రాలి బోల్తా పడి డ్రైవర్లు సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. ద్విచక్ర వాహన దారులు, ఆటోవాలాలు ఈ రోడ్డు మీద ప్రయాణం కొనసా గించాలం టే హడలిపోతున్నారు. కనీసం ఈ గుంతల్లో మట్టి కూడా పోసే పరిస్థితి లేకుండా పోయింది.ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోక పోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు, వ్యవసాయ కూలీలు,ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మరమ్మతులు చేపట్టినా కాంట్రాక్టర్ జేబులు నింపుకున్నారే గాని నాణ్యత లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ మోస్తరు వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి.అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రవాణా శాఖ సేవలు విస్తృత పరుస్తాం

ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

ప్రజాశక్తి-కావలి రూరల్
రవాణా శాఖలో అమలవుతున్న వివిధ రకాల సేవలను విస్తృతపరిచి మెరుగైన సలహాలు సూచనలు సేవలు అందేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. గురువారం కావలి మండల పరిధిలోని రుద్రకోట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రవాణా శాఖ అధికారులతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో వాహనదారులకు ప్రస్తుతం అమలవుతున్న కొన్ని సేవలు అందుబాటులో ఉండగా ఈ నూతన కార్యాలయం వాహనదారులకు సేవలు విస్తృత పరిచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు వివిధ రకాల ప్రజలకు వాహనదారులు ఎలాంటి సేవలు పొందాలన్నా కావలి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉండేలా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు రోడ్డు భద్రత ధ్యేయంగా భావించి ఈ కార్యాలయం అధికారులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మెరుగైన వసతుల కల్పనకు ఉద్దేశించి విశాలమైన ప్రాంతంలో ఈ భవనాన్ని మంజూరు చేసి నిర్మించడం జరిగిందని అది తమ ప్రభుత్వ కృషిలో భాగమేనని తెలిపారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో తన నియోజకవర్గంలోని అల్లూరు, దగదర్తి మండలాలు నెల్లూరు జిల్లా కేంద్రా పరిధిలో ఉండగా ఈ ప్రాంతీయ కార్యాలయంలో ఆ మండలాలకి సేవలు అందేలా కృషి చేయాలని కోరారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివద్ధి కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా సేవలో భాగంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గం అభివద్ధికి జిల్లా మంత్రి కాకాణి తో పాటు పలువురి మంత్రుల సహాయ సహకారాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోడ్పాటుతో అభివద్ధి చేస్తున్నానని చెప్పారు. రామాయపట్నం పోర్టు నిర్మాణం కావలికి అతి సమీపంలో ఉండగా ఈ నిర్మాణం పూర్తి దశకు చేరిందని తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనతో పాటు కావలి ప్రాంత అభివద్ధికి దోహద పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, సుందర్ రావు, కరుణాకర్, మురళీమోహన్, ఆర్‌డిఒ ,ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి సభ్యులు జంపని రాఘవులు, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కనుమర్లపూడి నారాయణ, కామరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రుద్రకోట గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి

నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి:ఈనెల 22తేదీ రాత్రి జనతాపేట నార్తు 1వ వీధీ ఆంజనేయస్వామి గుడివీధిలో మంచాల మాల్యాద్రి ఇంటిలో నగలు దొంగలించి, తిరిగి వెళుతుండగా తనను గుర్తుపట్టిన మంచాల రమణమ్మ (84)ను సుత్తితోకొట్టి గాయపరిచారు. మరుసటిరోజున ఆమె ఆస్పత్రిలో మృతిచెందింది. దీనికి కారకుడైన తిరుపతి వరప్రసాద్ నిందితుడిని సిఐ సుధాకర్ గురువారం అరెష్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు కావలి డిఎస్‌పి వెంకటరమణ వెల్లడించారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముద్దాయి గతంలో జవహర్‌భారతి డిగ్రీకాలేజీలో డిగ్రీఫెయిలయినట్లు, కావలిలో ఎవరైనా ఇళ్లు ఖాళీచేస్తుంటే ప్యాకేజి బాయ్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనం జరిగిన ఇంటి యజమాని మంచాల మాల్యాద్రికి అప్పుడప్పుడు చిన్న,చిన్న పనులు చేసిపెట్టేవాడన్నారు. 22వ తేదీన ఉదయం మాల్యాద్రి మార్నింగ్‌వాక్‌కి వెళ్లిఉండగా, ఇంట్లో ఎవరూ లేరనుకుని నిందితుడు సుమారు 8గంటల సమయంలో వాళ్ల ఇంటిలోని బెడ్‌రూములోనికి వెళ్లాడు. అక్కడే ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌లో నుంచి తాళాలు తీసుకుని, బీరువా తెరచి అందులో ఉన్న నల్లపూసల దండచ నెక్లెస్, రెండు జతల నగలు, సుమారు 5సవర్లు (వాటి విలువ రూ.1,65,000)బంగారు నగలను దొంగిలించాడు. ,యథావిధిగా బీరువా తాళాలువేసి, మళ్లీ వాటిని హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టేశాడన్నారు.ఎవరికీ అనుమానం రాకుండా కిందికి దిగివస్తుండగా కింద హాలులో ఉన్న మంచాల రమణమ్మ(మృతురాలు)అతనిని చూసి గుర్తుపట్టిందన్నారు. ఆసమయంలో నిందితుడు తనతో తెచ్చుకున్న సుత్తితో తలపై గాయపరచి ,ఆమె స్పృహకోల్పోగా, పక్కనే ఉన్న దివానా కాట్‌పైపడవేసి పారిపోయాడన్నారు. మరుసటిరోజున వృద్ధురాలు హాస్పిటల్‌లో మృతిచెందిందన్నారు. నిందితుడిని, చోరీసొత్తుతో సహా పట్టుకున్నారు. ఈసందర్భంగా సి.ఐ. సుధాకర్‌ను, అతని సిబ్బందిని అభినందించారు.

ఎపిటిఎఫ్ రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఎపిటిఎఫ్ రాష్ట్ర స్థాయి ధర్నాను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.రామ సుబ్బారెడ్డి. పేర్కొన్నారు. మండలంలోని విద్యాశాఖ అధికారి ఆవరణంలో ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ ఆర్. వెంకటేశ్వర్లు రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు డి.ఎ బకాయిలు, పి.ఆర్.సి బకాయిలు , పిఎఫ్ రుణాలు, ఏపీజి ఎల్ ఐ రుణాలు, క్లైయిమ్‌లు, సరెండర్ లీవ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఏ. వెంకయ్య , సిహెచ్ మల్లికార్జున రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు ఎస్. శివరాం, మండల బాధ్యులు రామకష్ణారెడ్డి, టి సురేష్, జె.శ్రీనివాసులు రెడ్డి , సిహెచ్ శివకుమార్, జి అయ్యన్న, ఎం.వెంకటేశ్వర్లు, బి.దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

28న వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: వాల్మీకి జయంతి ప్రతేడాది ఆస్వయుజ శుద్ధ పూర్ణిమ నాడు జరుపుకుంటారు వాల్మీకి మహర్షి రామాయణాన్ని 23 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించడం జరిగిందని వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వాల్మీకి జయం తిని నెల్లూరు పట్టణంలోని కొండాయపాలెం గేటు అంబేద్కర్ భవనంలోని ఈనెల 28వ తేదీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఉత్సవ విగ్రహాల కోసం మారణ హోమం ఘోరం!

ప్రజాశక్తి-కావలి:
దేవరగట్టు బన్ని ఉత్సవంలో ఉత్సవ విగ్రహాలు కోసం పాత మూఢాచారంలో భాగంగా .. రింగు కర్రలతో, దివిటీలతో జరిగిన కొట్లాట రక్తసిక్తమై ముగ్గురు మృతిచెం దగా, వందమంది రక్తగాయాల పాలై నారని, ఇంతకన్నా ఘోరం మరెక్కడైనా జరగదని జె.వి.వి. కావలి పట్టణశాఖ అధ్యక్షులు తోట వెంకటేశ్వరు ఒకప్రకటనలో ఖండించారు. కర్నూలు జిల్లాలో ఉత్సవ విగ్రహాలను దక్కించు కునేందుకు దురా ారంగా జరుగుతూ వస్తున్న ఈ ఉత్సవం లో వెయ్యిమంది పోలీసు లున్నా ఆగలే దన్నారు. ఈమూ ఢా చారాన్ని, నిషేధించాలని డిమాండ్ చేశారు.ఈ దురాచారాన్ని, మతచా ందశ వాదాన్ని అభ్యుదయ వాదులు, మేధావులు ఖండిచాలని పిలుపునిచ్చారు.



ప్రమాదకరంగా కరెంటు వైర్లు.. భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామం ఊరబావి సమీపంలోని పొలాలకు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్నాయని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ పరిస్థితిని గమనించి విద్యుత్ తీగలను సరిచేయాలని ఈ ప్రాంత రైతులు ప్రజలు కోరుతున్నారు. చేతికి అందే ఎత్తున ఈ తీగలు ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

అర్హుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మండలంలో గడిచిన ఖరీఫ్ 2023 పంటలు నమోదు,5767 ఎకరాలను ఈ క్రాప్ ద్వారా చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు తెలియజేశారు. ఈ - క్రాఫ్ ద్వారా నమోదు అర్హుల జాబితాను సామాజిక తనిఖీ కోసం అన్ని రైతు భరోసా కేంద్రాలలో గురువారం నుంచి ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. రైతుల పేర్లు, సర్వే నెంబర్లు, విస్తీర్ణం, పంట సాగు విధానం తదితర వివరాల నమోదులో ఏవైనా పొరపాట్లు చోటు చేసుకుంటే వాటిని సరిచేసుకునేందుకు 29వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరుగుతుంది. అభ్యంతరాలను, పరిష్కరించిన అనంతరం నవంబర్ ఒకటవ తేదీన తుది రైతు భరోసా కేంద్రాలలో , ప్రదర్శిస్తారు ఈ- క్రాఫ్ నమోదు ఆధారంగానే పంట కొనుగోళ్లతో పాటు , పంటల బీమా, పంట నష్ట పరిహారం , ప్రభుత్వ సంక్షేమం ఫలాలు అందుతాయని ఖరీఫ్ 2023లో సాగు చేసిన ఈ సామాజిక తనిఖీకు ఉంచిన అర్హుల జాబితాను సరిచూసుకోవాలని వీలైన పొరపాట్లు ఉన్నట్లయితే సంబంధిత రైతు భరోసా కేంద్ర ద్వారా సరి చేసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు తెలియజేశారు.

నేడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-కావలి:టీడీపీ కావలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పట్టణంలోని మన్నెం గోపాలకష్ణారెడ్డి కళ్యాణ మండపం (ఎంజిఆర్)లో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇం ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడునని టీడీపీ కార్యాలయ వర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి.. ఈ సమావేశంలో ముఖ్య అతిథు లుగా పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొంటారని తెలి పారు. నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, నియో జక వర్గ, మండల, పట్టణ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, అనుబంధ కమిటీ సభ్యులు, వార్డు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు.

ట్యాబ్‌ల ద్వారా బోధించే పద్ధతిని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-కావలి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యను డిజిటలైజ్ చేసి, తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలతో సహా అన్ని సబ్జక్టుల బోధనను డిజిటలైజ్ చేయడం " బోధన-అభ్యసన కత్యాన్ని నిర్జీవం చేయడమేనని ఈ పద్ధతిని ఎస్. సి.ఇ.ఆర్.టి.ఉపసంహరించుకోవాలని విశ్రాంతప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద ఒకప్రకటనలో కోరారు. ఉపాధ్యాయ,విద్యార్థుల మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని డిజిటల్ బోధన నిర్వీర్యంచేసి, విద్యార్థుల సందేహాలను తీర్చే సదవకాశాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల ద్వారా డిజిటల్ బోధన శిలను శిల్పంగా చెక్కగలవేమోగానీ, ప్రాణం పోయలేవన్నారు. పాఠశాల విద్యా అభ్యసన విధానాన్ని తమ ప్రతిష్ట కోసం ప్రభుత్వాలు దూరదష్టి లేక , ఆచరణలో తలత్తే సమస్యలను పట్టించుకోక ఇలాంటి బోధనా పద్ధతిని అమలుచేయడం విద్యారంగాన్ని లోపభూయిష్టం చేయడమేనన్నారు. ఉపాధ్యాయులు బోధనా సమయంలో విద్యార్థులు ఎంతవరకు విని అర్ధంచేసుకుని, తనను ఫాలో అవుతున్నారో లేదో తెలుసు కోడానికి ప్రత్యక్ష బోధన ఉపయో గిస్తుందన్నారు. క్రమశిక్షణ గమనిస్తూ, విద్యాబోధన తోపాటు నైతిక సామాజిక జీవిత విలువలను బోధించ డానికిప్రత్యక్ష బోధనా అభ్యసన పద్ధతిలోనే సాధ్యమన్నారు.గొప్పలకోసం తప్ప, డిజిటల్ బోధనా విధానం విద్యార్థులకు ఏ మాత్రమూ ప్రయోజనం కలిగించదన్నారు. ట్యాబ్‌లకు పెట్టే ఖర్చును " నూతనంగా ఉపాధ్యాయులను చేర్చుకుని జీతాలివ్వడానికి ఖర్చు చేయ డానికి ఉపకరిస్తే సమంజసంగా ఉంటుందన్నారు.వివిధ కారణాలతో పాఠశాలకు వెళ్లని గైర్హాజరైన విద్యార్థులు బడికి వెళ్లనపుడు బోధనను కోల్పోయినపుడు,లేక విన్న పాఠాన్నే మరల వినడానికి మాత్రమే డిజిటల్ బోధన ప్రత్యామ్నాయంగా ఉపకరించ గలదన్నారు. ఉపాధ్యాయ- విద్యార్థుల మధ్య ప్రత్యక్షసంబంధాన్ని నిలువునా దెబ్బతీసే డిజిటల్ బోధనా కార్యక్రమాన్ని ప్రభుత్వం దుందుడుకుగా ప్రవేశపెట్టడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం , ఎస్‌సి ఈ ఆర్టీ మూస విద్యావిధానాన్ని భావి పౌరులైన బాలల నెత్తిన రుద్దడానికి' డిజిటల్' బోధనను ప్రవేశపెట్టడం గర్హనీయమన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-అల్లూరు:మండల పరిధిలోని నార్త్ ఆములూరు గ్రామంలో పలువురుకి ఇంటి నివేశన స్థలాల పట్టాల పంపిణీ చేపట్టారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇంటి పట్టాలను తహశీల్దార్ చంద్రశేఖర్ అందజేశారు. గ్రామానికి చెందిన కర్రా మాధవి, గెరిక సుమతి, కాకర్ల లక్ష్మీ, స్వప్న అనువారికి ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి అల్లూరు టౌన్ కన్వీనర్ దండా కష్ణారెడ్డి మాట్లాడుతూ.. జగనన్న లే-అవుట్ లలో ఇల్లు లేని పేదలకు ఇంటి నివేశన స్థలాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇంటి స్థలాలు పొందినవారు వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు నీలం సాయి కుమార్, బీద రమేష్, పాడేటి సుబ్బయ్య డేవిడ్, బత్తుల సుధాకర్ పాల్గొన్నారు.

సిబిఎస్ఇ క్లస్టర్ -7 అథ్లెటిక్స్ ఆటలకు వేదికగా అదాని వరల్డ్ స్కూల్...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్‌లో సిబిఎస్ఇ క్లస్టర్స్ -7 అథ్లెటిక్స్ (బోయ్స్ అండర్- 14/17/19) పోటీలను గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా వేదికను ప్రారంభించారు. అదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ నేటి నుంచి 29 వరకూ జరిగే ఈ అథ్లెటిక్స్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లోని సుమారు 60 పాఠశాలల నుంచి 800కి పైగా విద్యార్థులు వారి కోచ్‌లతో హాజరవుతున్నారని తెలియజేశారు. ఇందులో భాగంగా రన్నింగ్ రేస్, జావీలింగ్ త్రో, షాట్‌పుట్, హైజంప్, లాంగజంప్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్టిలో పెట్టుకొని అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం:స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిపి సంపూర్ణమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుధ్యం పై గ్రామ సర్పంచ్‌లు దృష్టి సారించాలన్నారు. అన్నదాతలు విచ్చల విడిగా మందులు వాడుతున్నారని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పనులు చేపట్టాలని నాయకులు కోరారు. సర్వసభ్య సమావేశానికి ఇరిగేషన్,ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ శాఖ అధికారులు డుమ్మా కొట్టారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి రాపూర్ వెంకటసుబ్బారెడ్డి, ఎంపిడిఓ మధుసూదన్ రావు, క్రీడా సంస్థ డైరెక్టర్ కాలువ నరసింహులు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-కావలి: బాల్యవివాహాలను అరికట్టాలని ప్రముఖ న్యాయవాది, లీగల్ ఎయిడ్ మెంబెర్ ఇస్కల సాయిప్రసాద్ ఒకప్రకటనలో కోరారు. అయన మాట్లాడుతూ ముఖ్యంగాపట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఎస్‌టి కాలనీల్లో నివసిస్తున్న బాలికలకు బాల్య వివాహాలను జరుపుతున్నా రన్నారు. వివాహ నిర్దిష్ట వయస్సును అమ్మాయికి 18 సం. అబ్బాయికి వయస్సు 21 సం.గా ప్రభుత్వం ప్రకటించి ఉందన్నారు. వయస్సు వచ్చిన తర్వాత వివాహం చేసుకొంటే వారి ఆరోగ్యం, శారీరకంగా, ఆలోచన పరంగా ఒకరి నొకరు అర్థం చేసుకొని మంచి సంసార జీవితంను గడప వచ్చునని తెలిపారు. అలా కాకుండా తక్కువ వయస్సులో వివాహాలు చేసుకొంటే ఆరోగ్య పరంగా కాని, ఇతర ఒత్తిళ్లకు గురై తద్వారా అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అటువంటి వివాహాలను చేపట్టిన, ప్రోత్సాహించిన వారిపై కఠినచర్యలు ఉంటాయని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,అక్ష రాస్యత శాతం పెంచి, అలనాటి చరిత్ర వీరులైన నాయకుల ఆశయాలైన మైనర్ వివాహాలు రద్దు అనే అంశంను పరిగణన లోకి తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలను నిరోధించడంలో అన్ని ప్రభుత్వ. శాఖలు బలంగా పనిచేసి, బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజలకు వరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:పేదల చెంతకే వైద్య సేవలను తీసుకొచ్చి ధనవంతులతో సమానంగా పేదవాడికి మెరుగైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరు పురపాలకసంఘం నందలి ఎసిఎస్ఆర్ సచివాలయం 17,19,20వ వార్డునకు సంబంధించిన మెడికల్ క్యాంపు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మున్సిపల్ చైర్పర్సన్ కుమారి గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. పై కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట ఒక వరము లాంటిదన్నారు.కార్యక్రమంలో, మెడికల్ ఆఫీసర్ షేక్ అస్మా , మున్సిపల్ వైస్ చైర్మెన్ షేక్ సర్దార్, వార్డు కౌన్సిలర్లు కొండా స్వరూప రాణి , సుర భాస్కర్ రెడ్డి, కొప్పోలు రమాదేవి, వైసిపి నాయకులు షేక్ జమీర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్రంలోవిద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పేర్కొన్నారు. పట్టణంలోని పెరిగిన విద్యుత్ ఛార్జీలపై ప్రజా బ్యాలెట్ ఓట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , కరెంటు ఛార్జీలు పెంచింది. 2014లో పెంచిన ట్రూ ఛార్జీలను వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. ట్రూ ఛార్జీల పేరుతో ఇంధనం చార్జీల పేరుతో , సర్దుబాటు చార్జీల పేరుతో, అనేక భారాలు వేసి , ఇవాళ కరెంటు చార్జీలు 3,4 రెట్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై భారాల మోపడం అత్యంత దారుణమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం నాగేంద్ర, సాలరుద్దీన్, డివైఎఫ్ఐ నాయకులు నంద, శీను పాల్గొన్నారు.



ఓటేస్తున్న దృశ్యం

2న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- ఉదయగిరి
మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశ నవంబర్ రెండున నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ దేవరకొండ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల అభివద్ధి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎంపీపీ మూలే పద్మజ వినయ్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో తాగునీటి సరఫరా, వ్యవసాయ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ పనులు, గహ నిర్మాణ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, రెవెన్యూ శాఖ పై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం అధ్యకులు అనుమతితో ఇతర చేర్చ జరుగుతుందని తెలిపారు.

విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-అల్లూరు :మండలం పరిధిలో ప్రసిద్ధి చెందిన రామకష్ణ విద్యా సంస్థ వ్యవస్థాపకులు శ్రీమాన్ మాడభూషి శేషాచారి విగ్రహప్రతిష్ట కార్యక్రమం అల్లూరు లో ఆహుతుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శేషాచారి గొప్పతనాన్ని వివరిస్తూ.. .కొనియాడారు. జిల్లాలోనే పేరొందిన అల్లూరు రామకష్ణ విద్యాసంస్థ వ్యవస్థాపకులు శ్రీమాన్ మాడభూషి శేషాచారి విగ్రహప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. శేషాచారి కుటుంబీకులకు కళాశాల యాజమాన్యం సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ ప్రిన్సిపల్ రామకష్ణారెడ్డి, పేదల డాక్టర్‌గా పేరుగాంచిన రామమూర్తిని సత్కరించారు. అనంతరం శేషాచారి గురించి పలువురు వక్తలు వివరిం చారు. కార్యక్రమంలో రామకష్ణ విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ ఇందిర, కమిటీ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

ప్రజాశక్తి-మర్రిపాడు: నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నందవరం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కృష్ణాపట్నం పోర్ట్ నుంచి అనంతపురం సిమెంట్ ఫ్యాక్టరీకి బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు.

కొడవలూరులో'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-కొడవలూరు
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై వినతులు సమర్పించ వచ్చున్నారు ఈ అవకాశాన్ని మండలంలోని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

CHANGE OF NAME
I, SYED FEROZ BASHA (Old Name) Resident of D.No.7-4-106, Guru Thota, Ranganayakulapeta, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have Changed my name as SYED FEROZ (New Name) S/o. SYED GOUSE BASHA.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No. 43/2019
మంగపాటి ప్రసాద్ - పిటిషనర్
Vs
గుండవరపు మల్లిఖార్జున మరియు వగైరాలు - రెస్పాండెంట్స్
To,
R4. మునగా అనుదీప్ @ అనుదీప్ కుమార్, తండ్రి పిచ్చయ్య, అడ్రస్: పాత బ్యాంక్ బజార్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
R8. రూపినేని శ్రీనివాసులు, తండ్రి రామయ్య, అడ్రస్: శాఖవరం గ్రామం, వలేటివారిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మీకు కోర్టు దావాను రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపినను మీరు కాలయాపన చేస్తూ తీసుకొనకపోవడంతో మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా I.P. నోటీసు పంపించవలసినదిగా కోర్టువారు ఆర్డర్ చేస్తూ I.P.నం తేది:30-10-2023న వాయిదా వేసియున్నారు. ఆ తేదీన మీరు ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టులో స్వయంగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశానుసారంగా)
పండిట్ సంపత్ కుమార్
న్యాయవాది, కందుకూరు.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE VENKATAGIRI
O.S. No.162 OF 2021
Moramreddy Rajeswari (Died) Lrs
Moramreddy Yellareddy and 3 others ......Plaintiff
VS
Chinthamanu Venkatapathi ......Defendant
SUMMONS TO DEFENDANT BY WAY OF SUBSTITUTE SERVICE
Chinthamanu Venkatapathi, Civil Contractor, S/o Penchalaiah, Residing at D.Vaddipalli Village, Dakkili Mandal, SPSR Nellore District.
Whereas the plaintiff has instituted a suit against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 06-11-2023 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.
Hearing date:06-11-2023
V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE , VENKATAGIRI,
CONTACT NO:9985398129.